www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
14 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## మీ ఓటుతో సేవకునిగా అవకాశం ఇవ్వండి

- దోచుకొని దాచుకునే వారి ఆటకట్టించాలి.
- ఎన్నికల ప్రచారంలో ఏ ఐ ఎఫ్ బి అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

2



## బీసీ బిడ్డకు బీజేపీ టికెట్ ఇస్తే కుట్రలా ?

- ట్రస్ట్ కార్యక్రమాలు పార్టీ టికెట్ కు ముడిపెడితే ఎలా?
- ప్రజలు అంతా గమనిస్తున్నారు.
- బిజెపి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు.

3



## కరెంటు కావాలా .. కాంగ్రెస్ కావాలా

రైతులకు 3 గంటలు కరెంట్ సరిపోతుంది ,తాము అధికారంలోకి రాగానె ధరణిని రద్దు చేస్తాం అని కాంగ్రెస్ పీసిసి అద్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడటం ఎంతవరకు సమంజసం అంటూ మేడిపల్లి మండలం పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్

2



## కూన శ్రీశైలం గౌడ్‌ని కార్తిక మాస వనసమారాధనకు ఆహ్వానించిన శెట్టి బలిజ యువజన సంఘం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శెట్టిబలిజ యువజన సంఘం సభ్యులు. కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి, ఈనెల 19న

3



# కూకట్ పల్లి లో బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేయండి

### బండి రమేష్.. వంద పడకల హాస్పిటల్ ఎక్కడా? డిగ్రీకాలజీ ఏది?

**కూకట్ పల్లి.విశాలభారతి:**

కూకట్పల్లి నియోజకవర్గం లో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తామని చెప్పిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నిర్మించారా ప్రజలు గమనించాలి అని స్థానిక నేతలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పేద విద్యార్థుల కోసం డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేస్తామని చెప్పి నేటికీ ముందని ద్రాక్ష లాగనే మిగిల్చిన ఘనత స్థానిక ఎమ్మెల్యే కే దక్కిందని ఆరోపించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది స్థానిక ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో ఓడటమి భయం మొదలై నిద్రపట్టడం లేదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల పైన బిఆర్ఎస్ నేతలు దాడులకు పాల్పడుతున్నారని, పార్టీ శ్రేణులు సమన్వయంతో ఉండాలని సందర్భంగా సూచించారు. నియోజకవర్గంలో భూధంగా చేస్తూ రేట్లు పెంచి స్థానికులకు భూమి అందకుండా చేశారని విమర్శించారు. ప్రవేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ పేదలు విద్యను కొనుక్కునే పరిస్థితి తలెత్తిందని ఆరోపించారు. మరో వైపు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల భరోసా ఇస్తుంది ఈ అరు గ్యారెంటీలే కాంగ్రెస్ పార్టీనిఅధికారంలోకి తీసుకువస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గ బాలాజీ నగర్ డివిజన్ లో టీ అంజయ్య నగర్ , సాయిబాబా నగర్, ప్రగతి నగర్, ముస్కెపేట, చిత్తరమ్మ బస్తీ లలో కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ డాక్టర్ ప్రైవేటు విద్యాసంస్థలకు సత్యం శ్రీరంగం సీనియర్ నాయకులు గోట్టెముక్కల వెంకటేశ్వరావు, బ్లాక్ ప్రెసిడెంట్ తుమ్ వేణు గార్లతో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంటెస్ట్ కార్పొరేటర్ మోహిన్, డివిజన్ అధ్యక్షులు కృష్ణ, మహిళా అధ్యక్షరాలు మారుతీ, యూత్ అధ్యక్షులు హరి, శంకర్, రమేష్, అక్బర్, జహంగీర్, జాహిర్, కిరణ్, అంజి, అల్లాద్దిన్, మహేష్, హరీఫ్, రవి నాని, నవీన్, సుబ్బారావు జోష్ణ, సుజాత, లక్ష్మి కార్యకర్తలు, వివిధ కాలనీ వాసులు ఇతరులు పాల్గొన్నారు.







## అభివృద్ధిని వివరించండి.. ప్రజాదరణ తీసుకురండి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

2

## ప్రభుత్వ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష

- ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ
- గోపాల్ పల్లి,ఎన్టీఆర్ నగర్, ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ

2







# అభివృద్ధిని వివరించండి..ప్రజాదరణ తీసుకురండి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** దశాబ్ది కాలంలో పటాన్ చెరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్క ఓటరుకి వివరించి, సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ ఎన్నికల్లో గెలిపించేలా చైతన్య పరచాలని బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. సోమవారం పటాన్ చెరు డివిజన్ బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజక వర్గ పరిధిలోని 405 బూతులలో 3,97,237 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లు, కార్యకర్తలు తప్పనిసరిగా ప్రతి ఓటరుని కలిసి పదేళ్ల అభివృద్ధిని సవివరంగా వివరించాలని కోరారు. ప్రభుత్వంతో పాటు సిఎస్ఆర్, వ్యక్తిగత నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో గెలిస్తే అమలు చేయబోయే మేనిఫెస్టోను ప్రతి గడపకు అందించాలని కోరారు. పదేళ్లపాటు ప్రజలను పట్టించుకోని ప్రతిపక్ష పార్టీల తీరును ఎండగట్టాలని కోరారు. సమన్వయంతో పని చేస్తే లక్ష మెజారిటీతో పటాన్ చెరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపాన దేవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరెంటు కావాలా ..కాంగ్రెస్ కావాలా

**మేయర్ జక్క వెంకట్ రెడ్డి**



**మేడిపల్లి,విశాలభారతి:** తెలంగాణా రాష్ట్రంలో 30లక్షల బోర్లు నడుస్తున్నాయని,వీరంతా కరెంటు మీదనె ఆదారపడి వ్యవసాయం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయంలో బోర్లు వాడితో అధికారులు తోలగించెవారని ఇప్పుడు రైతు ఎన్ని బోర్లు వేసుకున్నా ఎవరు అడ్డగించరని తెలియజెసారు. ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వం రైతులకోసం వివిద రూపాలలో 4 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, గతంలో కంటె తెలంగాణ రైతాంగం బ్రహ్మండంగా జీవిస్తున్నారని అన్నారు. గతంలో యూరియా లాంటి ఎరువులు పోలీసు పహారాలో అమ్మేవారని ఇప్పుడు అన్ని ప్రాంతాలలో కావలసినంత దోరుకుతున్నాయని గుర్తుచెసారు. కరెంటు కావాలంటె కెసిఆర్ కు ఓటు వేయాలని వద్దనుకుంటె కాంగ్రెస్ కు వెయాలని కోరారు. కాంగ్రెస్ వస్తే తెలంగాణ తిరిగి 10 సంవత్సారాలు వెనకకు పోతుందని, అభివృద్ధి కుంటి పడుతుందాని ఆవేదన వ్యక్తం చెసారు. ధరని వల్లా రైతులు తన భూములను ధైర్యంగా అమ్ముకోవచ్చని రిజిస్టేషన్ అవ్వగానె పాస్ బుక్లో పేర్లు వివరాలు నమెదు అవుతుమదని ధరణి వల్లె రైతు బందు, ఋణ మాఫి వంటి పథకాలకు రైతులు అర్హులు అవుతున్నారని ప్రజలు గమనించి ఎవరిని గెలిపించాలో ఎవరిని ఒడించాలో ఆలోచించి ఓటు వేయాలని కోరారు.







# ప్రభుత్వ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష

- **ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ**
- **గోపాల్ పల్లి,ఎన్టీఆర్ నగర్, ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్షా అని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అభ్యర్థి అరేకపూడి గాంధీ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లిలోని ఎన్టీఆర్ నగర్ నల్ల పోచమ్మ దేవాలయంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఇతర పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్ నగర్ తాజ్ నగర్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ మేరకు అభ్యర్థి గాంధీకి అపూర్వ స్వాగతం పలుకుతూ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ ల సహకారంతో గడిచిన తొమ్మిదిన్నరైన కాలంలో రూ.9,వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ప్రచారంలో దూసుకెళ్తున్నామని బిఆర్ఎస్ పార్టీకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలకు వివరించి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.సబ్బండ వర్గాల అభ్యున్నతికి తోడ్పడే విధంగా తమ మేనిఫెస్టో ఉందని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గణేష్ ముదిరాజ్, డివిజన్ ప్రెసిడెంట్ రాజు నాయక్, మాజీ ప్రెసిడెంట్ చెన్నంరాజు ముదిరాజ్, సత్యనారాయణ రెడ్డి, అనిల్, విజయ భాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,రేణుక,రాజేశ్వరి, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కూన శ్రీశైలం గౌడ్ ని కార్తీక మాస వనసమారాధనకు ఆహ్వానించిన శెట్టి బలిజ యువజన సంఘం

**కుత్బుల్లాపూర్,విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శెట్టిబలిజ యువజన సంఘం సభ్యులు. కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి, ఈనెల 19న జరగనున్న శెట్టిబలిజ వన సమారాధనకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ ని సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కండిబోయిన శ్రీనివాస్, గౌరవ్ అధ్యక్షులు దొంగ సింహాచలం, చిట్టూరి సుబ్రహ్మణ్య, సూర్యనారాయణ, పిచ్చెట్టి సత్యనారాయణ, కట్టా సత్యనారాయణమూర్తి, వాసంశెట్టి నాగరాజు, చిట్టూరి ఆంజనేయులు, నాగేశ్వరరావు మట్టపర్తి రామదాసు, వాసంశెట్టి విద్యాసాగర్, వీరేపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు గుబ్బల రమణ పాల్గొన్నారు.

# మీ ఓటుతో సేవకునిగా అవకాశం ఇవ్వండి

- **దోచుకొని దాచుకునే వారి ఆటకట్టించాలి.**
- **ఎన్నికల ప్రచారంలో ఏ ఐ ఎఫ్ బి అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి.**





**షాద్ నగర్,విశాలభారతి:** రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో మీరు వేసే ఓటు ద్వారా మీకు సేవచేసే అవకాశం తనకు కల్పించాలని,అదే ఓటు ద్వారా దోచుకొని దాచుకునే నాయకుల ఆటకట్టించాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని పుట్టోనిగూడ, కంకరాలతాండ,దత్తాయిపల్లి, వేములనర్వ గ్రామాల్లో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని,ప్రస్తుతం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా బరిలో వున్నానని సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించి మీకు మరింత సేవచేసే భాగ్యం కలిపించాలని కోరాడు. దోచుకొని దాచుకునే వారికి ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికలలో అవకాశం ఇవ్వకూడదని అన్నారు. అంతకుముందు గ్రామాల్లో మహిళలు, గ్రామస్థులు విష్ణువర్ధన్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. తాను గెలిస్తే తాను చేసే కార్యక్రమాలను మ్యానిఫెస్టో రూపంలో ప్రజలకు వివరించారు.ఆయా కార్యక్రమాలలో సింహం సైన్యం నాయకులు పసుల నర్సింహాయాదవ్,మల్ రెడ్డి మహేందర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,కుమార్ గుప్త, పారేషం,కంచు కోట మహేష్,శివ,అనిల్ గౌడ్,వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.





# శీలం ప్రభాకర్ మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు

**సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ**

**సనత్ నగర్ ,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామ్ గోపాల్పేట కు చెందిన శీలం ప్రభాకర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ గారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభా ప్రభాకర్ తనకు సోదరీల దిశా నిర్దేశం చేసేవాడని, కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం శ్రమించాడని తెలిపారు. ఈ కీలకమైన సమయంలో ప్రభాకర్ గారిని కోల్పోవడం తనకు తీరనిలోటని కార్యకర్తలు దీన్ని జీర్ణించేకోలేకపోతున్నారని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన డాక్టర్ కోటా నిలిమ గారు. వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శీలం ప్రభాకర్ గారి భౌతికకాయానికి నివాళులర్పించిన నీలిమ గారు ఆమె అంతిమయాత్ర చివరి వరకు పాల్గొన్నారు. స్మశాన వాటికలో కన్నీటి వీడ్కోలు పలికారు.



# వాక్ఫ్ బోర్డు సమస్య పరిష్కారం చూపడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వక్ఫ్ సమస్యకు శాశ్వత పరిష్కారం
- జేఏసీ ప్రతినిధులకు భరోసా ఇచ్చిన టీ.పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి.

**మేడిపల్లి,విశాలభారతి:** గత నాలుగు సంవత్సరాల నుండి బోడుప్పల్ కార్పొరేషన్, ఇతర ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న వక్ఫ్ సమస్యకు పరిష్కారం చూపడంలో రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మంత్రి మల్లారెడ్డి విఫలమయ్యారని టీ.పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ లో వక్ఫ్ సమస్యపై జేఏసీ ప్రతినిధులు మేడ్చల్ అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ తో కలిసి రేవంత్ రెడ్డి నివాసంలో కలిసిన సందర్భంగా అయన పై విధంగా స్పందించారు. ఎన్నికలున్నాయి కాబట్టే హడావుడిగా కేటీఆర్, మల్లారెడ్డి లు జేఏసీ ప్రతినిధులను పిలిపించుకొని సమావేశం ఏర్పాటు చేశారని గత నాలుగు సంవత్సరాల నుండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఏనాడూ సమస్యపై స్పందించని కేటీఆర్, మల్లారెడ్డి ఓడిపోతారనే వక్ఫ్ సమస్యపై మభ్యపెట్టే పనికి సిద్ధమయ్యారని వాపోయారు. బీఆర్ఎస్ పార్టీ బూటకపు మాటలను ప్రజలు నమ్మోద్దని సూచించారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వక్ఫ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు, ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,జేఏసీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డకు బీజేపీ టికెట్ ఇస్తే కుట్రలా?

- ట్రస్ట్ కార్యక్రమాలు పార్టీ టికెట్ కు ముడిపెడితే ఎలా?
- ప్రజలు అంతా గమనిస్తున్నారు.
- బిజెపి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు.
- ఈటల రాజేందర్ సభను విజయవంతం చేయండి.
- విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులు.



**షాద్ నగర్,విశాలభారతి:** చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సామాజిక సేవలు చేసుకొని భారతీయ జనతా పార్టీ టికెట్ కోసం వాటిని ముడిపెట్టి టికెట్ రాకపోతే పార్టీపై నిందలు వేయడం సమంజసం కాదని, బీసీ బిడ్డకు బీజేపీ టికెట్ ఇస్తే తట్టుకోలేక రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని ఇది ఎంతవరకు సమంజసం? అని ప్రజలు వాస్తవాలు గమనిస్తారని భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ అసెంబ్లీ అభ్యర్థి అందె బాబయ్య ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం సాయంత్రం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తన ట్రస్టు పేరిట సామాజిక సేవా కార్యక్రమాలు చేశారని, ఆ తర్వాత దానిని టికెట్ కోసం బిజెపి పార్టీకి ముడిపెట్టి టికెట్ రాకపోతే పార్టీపై నిందారోపణలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. బీసీ బిడ్డకు బీజేపీ టికెట్ ఇస్తే తనపై రాజకీయ కుట్రలు చేస్తున్నారని సానుభూతి పొందేందుకు రాజకీయ డ్రామాలు మొదలుపెట్టారని బాబయ్య ఆవేదన వ్యక్తం చేశారు.మొదట బిజెపి అధిష్టానం ఏలాంటి నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటానని ప్రమాణం చేసిన విష్ణువర్ధన్ రెడ్డి తర్వాత టికెట్ రాలేదని మాట తప్పాడని బాబయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి నిజమైన కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని ఎవరికి అన్యాయం చేయలేదని అన్నారు. తనకు ఎన్నో పార్టీలు మోసం చేశాయని నమ్మక ద్రోహానికి పాల్పడ్డాయని అన్నారు. బిజెపి తనను కడుపులో పెట్టుకొని కాపాడిందని అన్నారు. బలహీన వర్గాలకు చెందిన తనకు టికెట్ దక్కితే ఓర్వలేక పోతున్నారని వాపోయారు.

**ఈటల సభను విజయవంతం చేయండి.**

బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నేడు మంగళవారం షాద్ నగర్ పర్యటనకు వస్తున్నారని ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటున్నారని అందె బాబయ్య తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక యాగశాలలో బిజెపి సభ ఉందని, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. షాద్ నగర్ గడ్డపై కాషాయ జెండా ఎగురుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ టంగుటూరి విజయ్ కుమార్,దేపల్లి అశోక్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్లో అక్కాచెల్లెళ్ల పోటా పోటీగాప్రచారం

- గులాబీజెండాకే జై కొట్టిన మైనార్టీలు
- కంటోన్మెంట్ లో మైనార్టీల మద్దతు లాస్యనందితకే

**సికింద్రాబాద్ కంటోన్మెంట్,విశాలభారతి:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత తన సహోదరి నివేదిత ఇరువురు ప్రచారంలో దూసుకు పోతున్నారు. నియోజకవర్గంలో పలు వార్డులలో అక్కచెల్లెలు విడివిడిగా ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ అభివృద్ధికి ఓటు వేయాలని సూచించారు. నివేదిత స్థానిక ఒకటో వార్డులోని చిన్నతో కట్ట సెవెన్ టెంపుల్స్ ప్రాంతాల్లో మాజీ బోర్డ్ మాజీ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ఇంటింటికి ప్రచారం టిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. మైనార్టీలకు పెద్ద పీట వేస్తున్న ఘనత కేసీఆర్ సర్కారుదేనని ముస్లిం మైనార్టీ నేతలంతా స్పష్టం చేశారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో బీఆర్ఎస్ జోరు మీదుంది. గులాబీ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు కొనసాగుతున్నాయి. 2వ వార్డు నుంచి ముస్లిం మైనార్టీ నేతలు వందలాదిగా బీఆర్ఎస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ జిఎంఆర్, భాస్కర్,నర్సింహ ముదిరాజ్ తో పాటు కుమార్ ముదిరాజ్, నరేశ్, శ్రీనివాస్, ఆంజనేయులు, దేవులపల్లి శ్రీనివాస్, జిలానీ, నర్సింహ, నాగరాజు, ప్రకాశ్, పొన్నాల బాబు, జహంగీర్ అజ్జు, నిహాల్ అహ్మద్, అబ్దుల్ వాహబ్, సలీం ఖాన్, మహ్మద్ జావీద్, సయ్యద్ ఆసిఫ్, సయ్యద్ జావీద్, ఖాజా నసీరుద్దీన్, రిజ్వాన్ అహ్మద్, ఇబ్రార్, తౌహీద్, రజాక్, కరీం, సాదత్ ఖాన్, ఖాజా పాషా, సయ్యద్ ఇర్ఫాన్, ఫర్దీన్, ఆరిఫ్, యూసుఫ్, అర్బాజ్, సైఫ్, హోటల్ వాలా బాబు భాయ్, షేక్ హుస్సేన్, బాబు భాయ్, ఎంఏ రషీద్, సయ్యద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.





# శంభీపూర్ రాజు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరికలు

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ శంభీపూర్ రాజు సమక్షంలో బాచుపల్లి ప్లజెంట్ విల్లాస్ కు చెందిన ప్రగతి విద్యా సంస్థల అధినేత, టీడీపీ నాయకులు సంకినేని శ్రీధర్ రావు తన అనుచరులతో కలిసి శంభీపూర్ కార్యాలయంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్సీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో లో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు శ్రీధర్ రావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రత్నాంజి, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, సాయిరాం, శివ,దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా పూడూర్ గ్రామంలో సదర్ వేడుకలు

**మేడ్చల్ విశాలభారతి:** మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో సదర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీపావళి సందర్భంగా యాదవులు గ్రామంలో సదర్ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. యాదవులు తమ పాడి పశువులకు, దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి యాదవ సంఘం, గ్రామ సర్పంచ్ బాబుయాదవ్, ఉపసర్పంచ్ వెంకటేశ్, లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలోని ఏర్పాటు చేసిన సదర్ వేడుకల్లో భాగంగా యాదవులు దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి గ్రామంలోని మల్లన్న ఆలయంలో పూజల అనంతరం గ్రామంలో ఊరేగించారు. వేడుకల్లో మంత్రి మల్లారెడ్డి సోదరుడు గోపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయనంద్ యాదవ్, పెద్ద గొల్ల ఎల్లంబాయి యాదవులను, దున్నపోతులను సత్కరించారు. అనంతరం నిర్వహించిన దున్నపోతుల విన్యాసాలు అందరికి ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకలు మధుకర్యాదవ్, శంకర్, నారెడ్డి శ్రీధరరెడ్డి, వార్డు సభ్యులు శ్రీకాంత్, శశికుమార్ యాదవ్, హన్మంత్రెడ్డి, మాణిక్యం, గ్రామ నాయకులు పోచయ్య, సత్తిరెడ్డి, కోల్ల వెంకటేశ్, దుందిగళ్ల శంకర్, రేగు నాగేశ్, నీరుడి దేవేందర్, బాబు, నాగరాజు గ్రామసులు పాల్గొన్నారు.





# జోరుగా సాగుతున్న జీఎంఆర్ ఎన్నికల ప్రచారం

- **కారు గుర్తుపై ఓటు తెలంగాణ భవితకు భరోసా**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు,విశాలభారతి:** నాలుగు సంవత్సరాల్లో అమీన్ పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో మేటిగా నిలిపామని ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ఓడిఎఫ్ కాలనీ, లాల బావి కాలనీ, భరత్ నగర్ కాలనీ, సాయి అంబికా కాలనీ, బృందావన్ టీచర్స్ కాలనీ, ఇండస్ వ్యాలీ హోమ్స్ కాలనీలలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు



వేసి అభివృద్ధిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి, ఆయా వార్డుల సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ లో చేరిన బొల్లారం యువకులు..**

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, పనులు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులతో పాటు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో.. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన సురేష్, మారుతి, హాసన్ పాశా, అభినాష్ తదితరులు బొల్లారం సీనియర్ నాయకులు చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువకులందరూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు వరప్రసాద్ రెడ్డి, గోపాలమ్మ వెంకటయ్య, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంధకారం కావాలా ? అభివృద్ధి కొనసాగాలా ?

- **తెలంగాణ ప్రగతి నిరోధకులు కాంగ్రెస్, బిజెపి**
- **మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే**
- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** తెలంగాణ అభివృద్ధికి నిరోధకులుగా మారిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలను తరిమికొట్టాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీను, విన్ను, ఇజాజ్, సల్మాన్, అస్లమ్, తదితర యువకుల బృందం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే బిఆర్ఎస్ పార్టీ.తిరిగి అధికారంలోకి రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దశాబ్ది కాలంలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ప్రతి గ్రామాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అయితే విద్యుత్ రంగం తీవ్ర సంక్షేమం ఎదుర్కోవాల్సి వస్తుందని ఎద్దేవా చేసిన ప్రతిపక్షాలకు చెంప పెట్టులా.. నేడు పరిశ్రమలకు గృహాలకు 24



గంటలు నాణ్యమైన విద్యుత్తు అందిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామని తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామంటూ మేనిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు చేశారో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమామా వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో.. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన 300 మంది యువకులు ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్య నారాయణ, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, బిఆర్ఎస్ పార్టీ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు గోవింద్, సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మరావు హ్యాట్రిక్ తథ్యం

- **గతంలో ఎన్నడులేనంతగా సౌకర్యాలు కల్పనలో పెద్దపీఠం.**
- **బిఆర్ఎస్ సీనియర్ నేత సుంకు రాంచందర్**



**సికింద్రాబాద్, విశాలభారతి:** సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజల నోట్లో నాలుక ఎమ్మెల్యే పద్మరావు అని, బి ఆర్ ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గ సీనియర్ నేత సుంకు.రాం చందర్ అన్నారు. కల్మషం లేదని అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల తో కలిసి పోయే నేత అని, సమస్యా ఉంటే అర్ధరాత్రి అయిన అక్కడి చేరుకొని పరిష్కరించటానికి అయిన ముందు ఉంటారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి కి నోచుకోని సికింద్రాబాద్ స్వరాష్ట్రంలో పద్మరావు ప్రత్యేక చొరవతో సీఎం కేసీఆర్, ఇతర మంత్రుల వద్ద తనకు ఉన్న సన్నిహిత సంబంధాలతో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయడంలో అయిన చొరవ గొప్పదన్నారు. రోడ్ల విస్తరణ, మంచి సరఫరా చేసేందుకు కొత్త లైన్స్, డబుల్ బెడ్ రూమ్స్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్,నిర్మాణం, లాలపెట్ స్విమ్మింగ్ ఫుల్ నిర్మాణం, నూతన కమ్యూనిటి హాల్స్ నిర్మాణం, కొన్నిచోట్ల వాటి మరమ్మతులు చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పించిన పద్మరావు కు సికింద్రాబాద్ ఎమ్మెల్యే గా హ్యాట్రిక్ పక్కా అని సుంకు.రాం చందర్ ధీమా వ్యక్తం చేశారు. ఇటీవలే వివిధ పార్టీ ల నుండి నేతలు,కార్యకర్తలు భారీగా బి ఆర్ ఎస్ లో చేరడం కూడా హర్షణీయం అని ఇది పద్మరావు హ్యాట్రిక్ కు మరింత బలాన్ని ఇస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమ నేత, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ,నిత్యం అందుబాటులో ఉండే పద్మరావు ను ఓటర్లు కార్ గుర్తు పై ఓటు వేసి గతంలో కన్నా ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని రాం చందర్ కోరారు.ఎన్నికల ముందు వచ్చి మాయ మాటలు చెప్పే వారిని స్థానికులు నమ్మరని అభ్యర్థుల గుణగణాలపై కూడా ప్రజలకు ఓటర్స్ కు తెలుసు అన్నారు.

# బండపల్లి సతీష్ బీజేపీకి రాజీనామా

**సికింద్రాబాద్,విశాలభారతి:** సికింద్రాబాద్ లో బీజేపీకి భారీ షాక్ తగిలింది. సీనియర్ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,గత ఎన్నికల్లో సికింద్రాబాద్ నుండి పోటీ చేసిన బండపల్లి సతీష్ బీజేపీకి పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి తన రాజీనామా లేఖను పంపారు. రాజీనామా లేఖలో బీజేపీపై ఆరోపణలు చేశారు. బీజేపీ నాయకత్వ వ్యవహార శైలిపై అసంతృప్తితో ఉన్న ఆయన రాజీనామ చేశారు. 2018



ఎన్నికల్లో సికింద్రాబాద్ నుండి పోటీచేసిన బండపల్లి ఓటమి పాలయ్యారు. అయితే పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్న ముఖ్య నేతల హామీ కార్యరూపం దాల్చకపోవడం, తన తరువాత పార్టీలో చేరిన వారికి టికెట్ ఇవ్వడంతో బండపల్లి సతీష్ మనస్తాపానికి గురైనట్లు తెలుస్తోంది. పార్టీలో పనిచేసే వారికి విలువ ఇవ్వడం లేదన్న అభిప్రాయంతో తన దారి తాను చూసుకోవాలన్న నిర్ణయానికి వచ్చారు. సికింద్రాబాద్ లోని తన నివాసంలో అనుచర వర్గంతో సమావేశమయ్యారు.ఆ తరువాత మీడియాతో మాట్లాడుతూ. నేను సికింద్రాబాద్ అసెంబ్లీ టికెట్ ఆశించాను కానీ పార్టీ అధిష్ఠానం నాకు కాకుండా అర్హాత లేని వ్యక్తికి టికెట్ ఇచ్చింది.తాను బిజెపి కోసం ఎంతగానో పనిచేశానని,గత 10 సంవత్సరాలుగా పార్టీకి ఎంతో సేవలు అందించానాని అయినప్పటికీ పార్టీ తన కష్టాన్ని గుర్తించలేదని పేర్కొన్నారు.సర్వేలు నాకు అనుకూలంగా ఉన్నా, ప్రజలు నన్ను గుర్తించినా పార్టీ గుర్తించకపోవడం బాధాకరమన్నారు. నిత్యం సికింద్రాబాద్ ప్రజలకు సేవ చేసేందుకు,తను నమ్ముకున్న కార్యకర్తలకు అందుబాటులో ఉండడానికి త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని ఆయన పేర్కొన్నారు. దీంతో సికింద్రాబాద్ బిజెపికి గట్టి దెబ్బ తగిలినట్లు అయింది. మరి సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావించిన బండపల్లి సతీష్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తారా అనుకునే సమయంలో ఆయన రాజనామ చేశారు. ప్రస్తుతం బండపల్లి సతీష్ ఏ పార్టీవైపు వెల్లుతారని సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ ప్రచారం చేయడం అవసరమా..?

**చెరువుల కబ్జా, భూముల ఆక్రమణ ఇదే అభివృద్ధి?ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్**

**కూకట్పల్లి ,విశాలభారతి:** నియోజకవర్గంలో అభివృద్ధి చేశాను అని చెప్పుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు పాదయాత్ర చేయాల్సిన అవసరం ఎందుకు ఉందని చెప్పేసి బిజెపి జనసేన బలపరిచిన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో ప్రభుత్వ భూములను దోచుకున్నారని ఈ సందర్భంగా ఆరోపించారు. తొమ్మిది ఏళ్లపాటు ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. స్థానిక బోయినపల్లి డివిజన్లో రోడ్లు ఏ విధంగా ఉన్నాయో ఎలా తవ్వి పక్కన పడేసారో.. ఇదేనా అభివృద్ధి అని నిలదీశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందారని, డబల్ బెడ్ రూములు ఎన్ని ఇచ్చారో, ఎన్ని వేల మంది అప్లికేషన్లు చేశారో ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాదయాత్రలో భాగంగా బోయినపల్లి డివిజన్లోని పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయనకు పలువురు స్థానిక సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు.. ప్రచారంలో నాయకులు హరీష్ రెడ్డి పప్పు పటేల్, జనసేన పార్టీ నాయకులు, స్థానిక నేతలు,పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.



# పిలిస్తే పలికే నాయకుడు

- అభివృద్ధి,సంక్షేమం కావాలంటే జగదీష్ కే పట్టం కట్టాలి
- హస్తం గుర్తుకే ఓటు వేయండి
- శేరిలింగంపల్లి కాంగ్రెస్ నేత సిందం శ్రీకాంత్

**శేరిలింగంపల్లి విశాల భారతి**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు సంపూర్ణ మద్దతు లభిస్తుందని ఆ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ విజయం ఖాయమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు సింధం శ్రీకాంత్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అందులో భాగంగా హైదర్ నగర్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో, ఆరు గ్యారంటీ లని వివరిస్తూ ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్ ఎల్లవేళలా అందుబాటులో ఉన్న నాయకుడు ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ముందు ఉంటాడని శ్రీకాంత్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లిలో స్థానికుడైన జగదీశ్వర్ గౌడ్ విద్యార్థి కుడు పిలిస్తే పలికే నాయకుడని,పనుల కోసం మనం తిరగాల్సిన పనిలేదని ఆయనే స్వయంగా వచ్చి పనులు చేసే సమర్థత కలిగిన నాయకుడని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని గుర్తు చేశారు.ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే అంజయ్య, బిక్షపతి ముదిరాజ్, ఎండి ఫయాజ్, విష్ణు, నర్సింగ్ రావు, పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





# గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేస్తున్న దివాకర్ రావు

**మంచిర్యాల విశాల భారతి:** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల నియోజకవర్గం, దండేపల్లి మండలం లోని మేదరిపేట, అల్లిపుర్, లక్ష్మీకాంతపుర్, ద్వారక, పెద్దపెట, కసిపేట, కొండాపూర్ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాభివృద్ధిని అలాగే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి, నవంబర్ 30 వ తేదిన జరిగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ప్రజలను కోరారు. బీఆర్ఎస్ తోనే ప్రజలకు మేలు జరుగుతుందని సంక్షేమ పథకాలన్నీ తెలంగాణలో కేసీఆర్ పాలనలో అమలు అవుతున్నాయని అన్నారు. ఎక్కడలేని విధంగా తెలంగాణ రోల్ మోడల్ గా తీసుకుంటున్న ప్రభుత్వాలు చూసైనా కాంగ్రెస్ నాయకులకు కనువిప్పు కావాలని వారు అన్నారు.






# మేడిపల్లి శ్రీకర హాస్పటల్ లో బాదితుల ఆందోళన..

- కడుపు నొప్పితో బాధపడుతున్న బాధితురాలు.
- వైద్యుడు రాసిన టాబ్లెట్ కాకుండా వేరే టాబ్లట్ ఇచ్చారంటూన్న బాదితులు ...
- బిల్లులలో సిబ్బంది చేతివాటం.
- సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న బాధితులు.

**మేడిపల్లి,విశాలభారతి:**

పీర్జాదిగూడ లో శ్రీకర అసుపత్రి వద్ద బాదితుల ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్ఫెక్షన్ అని వెల్తే వైద్యుడు రాసిన మందులు కాకుండా వేరే మందులు ఇచ్చిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి శీకర ఆసుపత్రి లో జరిగింది. బాదితులు తెలిపిన వివరాల ప్రకారం పోచారం కి చెందిన భార్యభర్తలు ఈ నెల 8 న తన భార్య దివ్య(30) కు ఇన్ఫెక్షన్ తో బాదపడుతూ మేడిప్లలి మండలం పీర్జీదిగూడ లో గల శ్రీకర ఆసుపత్రికి కి వచ్చి సంబందిత వైద్యునికి చూపించుకునెందుకు వచ్చామని.

వైద్యుడు రాసిన మందులు అదే ఆసుపత్రిలో తీసుకుంటె సిబ్బంది డాక్టర్ రాసిన మందులు కాకుండా వేరే మందులు ఇచ్చారని , ఇప్పుడు బాదితురాలకు కడుపునొప్పి ఇన్ఫెక్షన్ కావడంతో వేరే మందులు వాడామని తెలుసుకుని సంబందిత శ్రీకర అసుపత్రి కి వచ్చి సిబ్బందిని అడగగా నిర్లక్షంగా సమాదానం ఇచ్చారని టాబ్లెట్ ఎందుకు వాడదారో నెట్ లే పరిశీలిస్తె లివర్, కిడ్నీ ప్రాబ్లం వస్తాయని ఉందని భయంతో వస్తె నిర్లక్షంగా సమాదానం చెపుతున్నారని, టాబ్లెట్స్ రెడు రకాలు తీసుకుంటె ఓకరకానికి బిల్లు వేసారని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సంబందిత శ్రీకర అసుపత్రి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని బాదితులు కోరుతున్నారు.

ఆసుపత్రిలో ఎక్కడ లేని విధంగా అధిక బిల్లులు అవుతున్నాయని దీనికి కారణం సిబ్బంది చేతివాటమేన అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వైద్య అధికారి ఇలాంటి కార్పొరేట్ ఆసుపత్రి పై నిఘా ఉంచి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కంటోన్మెంట్లో అక్కాచెల్లెళ్ల పోటా పోటీగా ప్రచారం





- గులాబీజెండాకే జై కొట్టిన మైనార్టీలు
- కంటోన్మెంట్ లో మైనార్టీల మద్దతు లాస్యనందితకే

**సికింద్రాబాద్ కంటోన్మెంట్,విశాలభారతి:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత తన సహోదరి నివేదిత ఇరువురు ప్రచారంలో దూసుకు పోతున్నారు. నియోజకవర్గంలో పలు వార్డులలో అక్క చెల్లెలు విడివిడిగా ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ అభివృద్ధికి ఓటు వేయాలని సూచించారు. నివేదిత స్థానిక ఒకటో వార్డులోని చిన్నతోకట్ట సెవెన్ టెంపుల్స్ ప్రాంతాల్లో మాజీ బోర్డ్ మాజీ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ఇంటింటికి ప్రచారం టిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.మైనార్టీలకు పెద్ద పీట వేస్తున్న ఘనత కేసీఆర్ సర్కారుదేనని ముస్లిం మైనార్టీ నేతలంతా స్పష్టం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో బీఆర్ఎస్ జోరు మీదుంది. గులాబీ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు కొనసాగుతున్నాయి. 2వ వార్డు నుంచి ముస్లిం మైనార్టీ నేతలు వందలాదిగా బీఆర్ఎస్ లో చేరారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ జిఎంఆర్, భాస్కర్,నర్సింహ ముదిరాజ్ తో పాటు కుమార్ ముదిరాజ్, నరేశ్, శ్రీనివాస్, ఆంజనేయులు, దేవులపల్లి శ్రీనివాస్, జిలానీ, నర్సింహ, నాగరాజు, ప్రకాశ్, పొన్నాల బాబు, జహంగీర్ అజ్జు, నిహాల్ అహ్మద్, అబ్దుల్ వాహబ్, సలీం ఖాన్, మహ్మద్ జావీద్, సయ్యద్ ఆసిఫ్, సయ్యద్ జావీద్, ఖాజా నసీరుద్దీన్, రిజ్వాన్ అహ్మద్, ఇబ్రార్, తౌహీద్, రజాక్, కరీం, సాదత్ ఖాన్, ఖాజా పాషా, సయ్యద్ ఇర్ఫాన్, ఫర్దీన్, ఆరిఫ్, యూసుఫ్, అర్బాజ్, సైఫ్, హోటల్ వాలా బాబు భాయ్, షేక్ హుస్సేన్, బాబు భాయ్, ఎంఏ రషీద్, సయ్యద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**ఆర్మూర్, విశాల భారతి:** సోమవారం నందిపేట్ మండలంలోని ఉమ్మెడ గ్రామానికి చెందిన 15 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆర్మూర్ పట్టణంలోని బీజేపీ,బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై ఆర్మూర్ పట్టణంలోని పివిఆర్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో, ఇస్సాపల్లి ముత్తెన్న, అల్లేపు ముత్యం, విజయ్ అగర్వాల్,విశాల్,చరణ్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లలాఖన్ తదితరులు పార్టీలో చేరారు.



విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# నిజామాబాద్‌లో చెల్లని రూపాయి..
# హైదరాబాద్‌లో చెల్లుతుందా?

- ఎమ్మెల్యే, బీఆర్ఎస్అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఫైర్
- నకిలీ వీసాల బ్రోకర్లను నమ్మొద్దని ప్రజలకు పిలుపు

**ఎల్బీనగర్ , విశాల భారతి:** 'నిజామాబాద్‌లో కొడితే ఎల్బీనగర్‌లో పడ్డాడు.. అక్కడ చెల్లని రూపాయి.. హైదరాబాద్‌లో చెల్లుతుందా?' అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన ఎల్బీనగర్‌నియోజకవర్గంలోని నాగోల్‌డివిజన్ లో ఫతుల్లగూడ, చుట్టుపక్కల కాలనీలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు కాలనీల వాసులు సుధీర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. మంగళహారతులతో పూలు చల్లుస్తూ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో స్థానికులు మాట్లాడుతూ.. సుధీర్ రెడ్డి చొరవతోనే ఎన్నో ఏండ్ల నుంచి పెండింగ్ లో ఉన్న ఇండ్ల పట్టాల సమస్యలు 58, 59 జీవో కింద పరిష్కరించారన్నారు. మా బస్తీ వాసుల పూర్తి మద్దతు మీకే ఉంటుంది అని తెలిపారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాలనీల్లో ప్రధాన సమస్యలు దాదాపుగా పరిష్కరించానన్నారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కారం చేస్తామని తెలిపారు.ఇప్పుడు నియోజకవర్గం మీద అవగాహన లేని కొత్త, కొత్త నాయకులు వస్తున్నారు. వారి తో జాగ్రత్తగా ఉండాలి అని తెలిపారు. వారి సొంత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గొనే ప్రకాశ్ రావు వారి పార్టీ నాయకులు అయిన మధుయాష్కీ మీద గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. దొంగ వీసాలు, నకిలీ డ్యాక్యుమెంట్లు సృష్టించి ఎంతో మందిని మోసం చేశాడని, వారి మీద పోలీస్ స్టేషన్లో 420 కేసులు కూడా నమోదు చేశారన్నారు. ఇప్పటికీ దాని సంబంధిత సాక్ష్యాలు యూట్యూబ్ లో ఉన్నాయి అని తెలిపారు. ఇప్పుడు ఇలాంటి వారు వచ్చి మేము అభివృద్ధి చేస్తామని అనడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. బలమైన క్యాడర్ లేకపోయినా అత్యాశతో పోటీ చేస్తున్నాడు అని తెలిపారు. అలాగే బీజేపీ నుంచి పోటీ చేస్తున్న సామ రంగారెడ్డి సొంత బంధువుల పొలాలు కబ్జా పెట్టడం వల్ల వారి బంధువులే వారి మీద దాడి చేయడం నిజం కాదా? అని తెలిపారు. ఇంట్లో వారే ఆయనకు ఓట్లు వేయరు. మరి ప్రజల ఓట్లు ఎట్లా వేస్తారని అన్నారు. దొంగలకు,కబ్జాకోరులకు నియోజకవర్గంలో స్థానం లేదని అన్నారు. గత అయిదు సంవత్సరాలుగా తాను చేసిన అభివృద్ధి పనులు నన్ను గెలిపిస్తామని ధీమా వ్యక్తంచేశారు. కావున వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి మీ యొక్క సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,సుర్వీ రాజు గౌడ్, శిల్ప, సతీశ్ యాదవ్, సీతారాములు, రమేష్, కవిత మరియు పలువురు సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళలు, కార్యకర్తలు, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

**బీఎన్ రెడ్డి నగర్‌లో..**

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్‌నాయకుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్‌ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పర్యటించారు. సోమవారం డివిజన్ పరిధిలోని గాంధీ నగర్, గాంధీ నగర్ సౌత్, సాగర్ కాంప్లెక్స్ ఫేస్ 1, సాగర్ కాంప్లెక్స్ ఫేస్ 2, శ్రీపురం కాలనీ సౌత్, శ్రీపురం నార్త్, గౌతమి నగర్ కాలనీలనందు కాలనీవాసుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, కుంట్లూరు వెంకశ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న, అనిల్ చౌదరి, మాధవరం నర్సింహారావు, సామ బుచ్చిరెడ్డి, గడ్డం మల్లేష్ గౌడ్, సుమన్ గౌడ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్బీనగర్ లో బీజేపీ జెండా ఎగరేసి తీరుతా

- బీజేపీ ఎల్బీనగర్ అభ్యర్థి సామ రంగారెడ్డి
- గెలిపిస్తే సమస్యలు లేని 'గడ్డి అన్నారం' చేస్తా అని హామీ

**ఎల్బీనగర్, విశాల భారతి:** ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం గడ్డ పై బీజేపీ జెండా ఎగరవేసి తీరుతానని ఎల్బీనగర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో కర్మన్‌ఘాట్ లో సోమవారం బీజేపీ బూత్ లెవల్‌కమిటీ మెంబర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వన్నెపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బీజేపీ చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ ఈ సారి ప్రజలు బీజేపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో యువకులు ఉత్సాహంతో పాల్గొనడంతో బీజేపీ విజయం ఖాయమన్న విశ్వాసం ప్రజల్లో విస్తృతమైందన్నారు. ఎన్నికలు గెలవాలంటే బూత్ కమిటీల పనితీరు మెరుగుగా ఉండాలన్నారు. ఏదేమైనా ఎల్బీనగర్ నియోజకవర్గం గడ్డపై బీజేపీ జండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.



**నన్ను గెలిపిస్తే సమస్యలు లేని గడ్డి అన్నారం చేస్తా..**

ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి.. సోమవారం గడ్డి అన్నారం డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తో కలిసి ప్రచారం నిర్వహించారు. బీజేపీకి ఓటేసి గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. ఈ డివిజన్‌లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఆయన తెలిపారు. వర్షాలు పడితే ప్రాంతాలు మొత్తం జలమైపోతాయన్నారు. అదృష్టం కొద్దీ ఈ యేడు వర్షాలు లేకపోవడంతో సమస్య లేదని.. ఒకవేళ వర్షాలు పడితే ఈ ప్రాంతమంతా జలమయమై ఉండేదని సామ రంగారెడ్డి అన్నారు. వరద సమస్యల కోసం ఎలాంటి పరిష్కారం ఇప్పటివరకు చేపట్టలేదని కేవలం నామమాత్రపు చర్యలు మాత్రమే చేపట్టారని సామ రంగారెడ్డి ఆరోపించారు. తనని గెలిపిస్తే సమస్యలు లేని గడ్డిఅన్నారం డివిజన్‌ను ప్రజలు చూస్తారని సామ రంగారెడ్డి తెలియజేశారు.




# కబ్జాదారుడు సుధీర్ రెడ్డిని తరిమికొట్టాలి

**ఎల్బీనగర్‌కాంగ్రెస్‌అభ్యర్థి మధుయాష్కీగౌడ్**

**ఎల్బీనగర్, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ చేపట్టిన యాత్ర సోమవారం ఆరో రోజుకు చేరింది. సోమవారం మధుయాష్కీగౌడ్‌కొత్తపేట డివిజన్ మారుతీనగర్ నగర్ హనుమాన్ ఆలయంలో పూజలు చేసి.. పాదయాత్ర ప్రారంభించారు. పాదయాత్ర స్నేహపురి కాలనీ వరకు సాగింది. కార్యకర్తలు, ప్రజలరెట్టించిన ఉత్సాహంతో మధుయాష్కీగౌడ్ వెంట నడిచారు. ఉత్సాహంతో జై కాంగ్రెస్ నినాదాలతో కదం తొక్కారు. కొత్తపేట నా కాంగ్రెస్ కి కంచుకోటనా! అన్నట్లు యాత్ర సాగింది. సర్వ కుల మతాల ప్రజలు మంగళ హారతులు పడుతూ, బోనాలు తీస్తూ, దట్టీలు కడుతూ, ప్రార్థనలు చేస్తూ మధుయాష్కీగౌడ్‌కు మద్దతు పలుకుతున్నారు.ఈ సందర్భంగా మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ, మూసీనదిపై నిర్లక్ష్యం వల్ల ఈ నియోజకవర్గం కంపు కొడుతోందన్నారు. ఈ కబ్జా దారుడైన సుధీర్‌రెడ్డి చెరనుంచి విముక్తి కల్పించడానికి కొత్తపేట ప్రజలు పూనుకోవాలని పిలుపునిచ్చారు. హయత్ నగర్ గల్లీ నుంచి ఢిల్లీకి ఎదిగిన నేను సాధ్యమైనన్ని నిధులు తీసుకొచ్చి ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఆవాసయోగ్యంగా, ఆదర్శ, ఆరోగ్య నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. గాంజా బ్యాచ్‌కు మీ ఓట్లతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 'హస్తం' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించగా, మధన్నకే మా ఓటు అని ప్రజలు ప్రతిస్పందించారు. ఈ కార్యక్రమంలో జక్కిడి ప్రభాకర్ రెడ్డి, వజీర్ ప్రకాష్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు లింగాల కిషోర్ గౌడ్, షరీఫ్,టీజేఎస్ నాయకులు పల్లె వినయ్, రంగారెడ్డి, కాంగ్రెస్ మహిళ నాయకులు సుజాత రెడ్డి, రజిని, పుష్పలత గౌడ్, రాణి, శైలజ రెడ్డి యూత్ కాంగ్రెస్ అబ్దుల్ కరీం, చిన్నా గౌడ్, సాయి, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# అనావృష్టి అతివృష్టి



ఒక జనరేషన్ క్రితం దీపావళి రోజు సాయంత్రానికి చాలా కుటుంబాల్లో పిల్లల ముఖాల్లో ఒక ఆత్రుత...మా నాన్న.... దీపావళి మందులు తెస్తాడా?

తెస్తే ఎన్ని తెస్తాడు?

ఒక రకమైన టెన్షన్..... అంతలో....ఊర్లో ఎక్కడో పెద్దపెద్ద అవుట్లు పేలుస్తున్న శబ్దం వినపడటం....ఏదో బాధ...అంతలోనే సంతోషం.....

ఈలోపు పక్కింట్లో నో...నాలుగైదు ఇళ్ల తర్వాతో....పిల్లలు బయటికి వచ్చిపండగ మొదలుపెడతారు.

కాసేపటికి నాన్న వస్తాడు.

కోరుకున్నట్టు టపాసులు తెస్తే...పట్టలేని సంతోషం. దీపాలతో పాటు పిల్లల ముఖాలు కూడా వెలిగిపోయేవి.

ఒక రకంగా పిల్లలు తల్లిదండ్రుల వెంటపడే వాళ్లు...పండగ చేయమని.

**కట్ చేస్తే......**

ఇప్పుడు తల్లిదండ్రులుపిల్లల కోసం రకరకాల టపాసులు తీసుకొస్తున్నారు. వందలు కాదు వేలు ఖర్చు పెడుతున్నారు.

కానీ ప్రస్తుత జీవన విధానం ఫలితంగా పిల్లలకు పండుగల పై అవగాహన,

ఆసక్తి రెండు లేవు.

తల్లిదండ్రులే పిల్లలను బతిమిలాడుతున్నారు...

ఫోను పక్కన పెట్టి టపాసులు కాల్చమని. టీవీ ఆపేసి పండుగలో పాల్గొనమని. కానీ పిల్లలు మాత్రం ఫోను ప్రపంచంలో నుంచి బయటికి రావటం లేదు.

**సారాంశం ఏంటంటే....**

ఒకప్పుడు పండగలు ఉన్నాయి....కానీ డబ్బులు లేవు.

ఇప్పుడు డబ్బులు ఉన్నాయి.

కానీ పండగ లేదు.

**కొలికపూడి శ్రీనివాసరావు**